నియామకం, కమిటీలు

యాదవ సంఘం గన్నేరువరం మండల అధ్యక్షుడిగా ప్రశాంత్



ప్రశాంత్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

గన్నేరువరం: గొల్ల కురుమ యాదవ సంఘం గన్నేరువరం మండల అధ్యక్షుడిగా గన్నేరువరం కు చెందిన సండవేని ప్రశాంత్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబయ్యపల్లెకు చెందిన జీల కుమార్‌యాదవ్ నియామకమయ్యారు. సంఘం సభ్యులు ఆదివారం మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పాశం బాలయ్య, ఉపాధ్యక్షులుగా దుద్ది నాగరాజు, మర్రి వెంకటమల్లు, బొజ్జ లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజు, కోశాధికారిగా జీల భూమయ్య, కార్యదర్శులుగా బొజ్జ పర్వతాం, కాశవేని మహేందర్, సంబు మల్లయ్య, కాశవేని రాజయ్య, పాశం వేణు, కార్యవర్గసభ్యులుగా జీల మహేష్, నక్క కనుకయ్య, కొయ్యు చిన్న రాజు, వేల్పుల తిరుపతి, జరుమల్ల శ్రీను, ముడికే శ్రీనివాస్, పెంకర్ల ప్రశాంత్, కొల్ల సంపత్ ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులను సభ్యులు శాలువాతో సన్మానించారు.

పెరిక సంఘం శంకరపట్నం మండల కమిటీ



పెరిక సంఘం నూతన కమిటీ

శంకరపట్నం: పెరిక సంఘం శంకరపట్నం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని జిల్లా అధ్యక్షుడు గాండ్ల చంద్రశేఖర్ తెలిపారు. సమావేశం కేశవపట్నంలో ఆదివారం నిర్వహించారు. సమావేశంలో మండల అధ్యక్షుడిగా చింతం నవీన్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు మీస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి, ఆర్థిక కార్యదర్శిగా కారుపాక శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మేడిశెట్టి భూమయ్య, ప్రచార కార్యదర్శిగా వనపర్తి పరమేశ్వర్, ఉపాధ్యక్షులుగా మైదంశెట్టి కుమారస్వామి, పాటిల్ అశోక్, కార్యదర్శులుగా చింతం మల్లయ్య, గోపి రాజమల్లు, గాండ్ల రాజయ్య, సభ్యులుగా మైదంశెట్టి రాములు, మేడిశెట్టి మల్లేశం, గోపి వీరమల్లు, సలహాదారులుగా మీస భాస్కర్, పోతరాజు లక్ష్మణ్, వనపర్తి మల్లేశం, ప్రత్యేక ఆహ్వానితులుగా బూసాని రామస్వామి, మైదంశెట్టి కేదారి, చింతం శంకరయ్యను నియమించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సర్పంచ్ వనపర్తి మల్లయ్య, ఎంపీటీసీ గాండ్ల తిరుపతయ్య, ఉపసర్పంచ్ చింతం కుమార్, మీస రమేశ్, గోపి మల్లేశం తదితరులు ఉన్నారు.

మసీద్ కమిటీ అధ్యక్షుడిగా ఎండీ సమ్మాన్



నూతన కమిటీ సభ్యులు

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి మసీద్ -ఇ- అలంగీర్ కమిటీ అధ్యక్షుడిగా ఎండీ సమ్మాన్‌ను కులపెద్దల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా రియాజ్, కోశాధికారిగా రెహమాన్, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రఫీ, యాకూబ్, కుల పెద్దలు అజ్మీర్, అబ్బాస్, ఖాజామియా, చాంద్‌పాషా, సాదిక్, యువకులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ నూతన కమిటీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో ఆదివారం ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా బత్తిని రాజు, ఉపాధ్యక్షుడిగా శ్రీరాముల వెంకటేష్, గౌరవ అధ్యక్షుడిగా సర్దార్, కోశాధికారిగా నేరెళ్ల అనిల్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ రాకేశ్, రాజయ్య, భిక్షపతి, గోపాలరావు, రాకేశ్, శ్రీధర్, రమేశ్, రాజకుమార్, తిరుపతి, సమ్మయ్యను నియమించినట్లు ప్రధాన కార్యదర్శి సురేశ్ కుమార్ తెలిపారు.

చొప్పదండి..

చొప్పదండి: మండల కేంద్రంలోని భారత్ మినీడోర్ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా చీకట్ల శంకర్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడు బొక్కొల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా బొక్కల రమేశ్, కోశాధికారిగా రేగుల సతీశ్, ప్రధాన కార్యదర్శిగా ముంజాల సాగర్, ముఖ్య సలహాదారులుగా ప్రసాద్, తిరుపతి, సత్తయ్య, రమేశ్, రాజ్‌కుమార్ నియామకమయ్యారు.

దయనీయం స్వీపర్ల పరిస్థితి

- పేరుకే పార్ట్‌టైం పనులు ఫుల్‌టైం
- నెల జీతం రూ.5,200 మాత్రమే..
- మండలంలోని ఆయా గ్రామాల్లో తొమ్మిది మంది స్వీపర్ల విధులు



మోతె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల

రామడుగు: పాఠశాలల పరిశుభ్రత.. ఉపాధ్యాయులకు అవసరమైన వివిధ రకాల పనుల నిర్వహణ.. విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించే పార్ట్‌టైం స్వీపర్ల పరిస్థితి దయనీయంగా మారింది. పేరుకే పార్ట్‌టైం అయినప్పటికీ వారి పనులు మాత్రం ఫుల్ టైమ్. ఉదయం నుంచి పాఠశాల ముగిసే వరకు డ్యూటీ చేయాల్సి వస్తుందని స్వీపర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో తొలిసారి 19 మంది పార్ట్ టైం స్వీపర్లుగా 1986లో విధుల్లో చేరారు. అప్పుడు ప్రభుత్వం కేవలం రూ.150 వేతనం మాత్రమే అందించేంది. విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైమ్ స్వీపర్లలో నలుగురు చనిపోయారు. ఆరుగురు పదవీవిరమణ పొందారు. మిగతా 9 మంది గోపాల్‌రావుపేట, చిప్పకుర్తి, మోతె, దేశరాజ్‌పల్లి, కారుపాకలపల్లి, షానగర్, గుండి, రుద్రారం, వెలిచాల పాఠశాలల్లో స్వీపర్లుగా కొనసాగుతున్నారు.

పనులు ఫుల్‌టైమ్

పార్ట్‌టైమ్ స్వీపర్లు అన్న మాటే కానీ ప్రతిరోజు పాఠశాలలో ఫుల్‌టైమ్ విధులు నిర్వహించాల్సి వస్తోందని, ఈ ఉద్యోగం వదులుకోలేక ఇతర పనులు చేసుకోలేకపోతున్నామని వాపోతున్నారు. నెల జీతం రూ.5,200 వస్తుండడంతో 25 రోజులు పనులు చేస్తే రోజు వేతనం రూ. 208 మాత్రమే వర్తిస్తుందని, కనీసం ఉపాధి హామీ కూలీ వేతనం కూడా గిట్టుబాటు కాని పరిస్థితి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు...

పార్ట్‌టైమ్ స్వీపర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనం మాత్రం పెరగడంలేదని, దీంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మా దీన పరిస్థితిని గమనించి ఫుల్‌టైమ్ స్వీపర్లుగా గుర్తించి పూర్తిస్థాయి వేతనాలు అందించాలని కోరుతున్నారు.

కుటుంబాన్ని పోషించలేని పరిస్థితి



పార్ట్‌టైమ్ స్వీపర్‌గా 1986లో కిష్టాపూర్ పాఠశాలలో విధుల్లో చేరాను. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై షానగర్ పాఠశాలలో పని చేస్తున్నా. తొలిసారి జీతం రూ. 150 కాగా ఇప్పుడు రూ. 5,200 వస్తుంది. వచ్చే జీతంతో కుటుంబాన్ని పోషించలేని పరిస్థితి ఉంది.

– మొండయ్య, స్వీపర్, షానగర్

ప్రభుత్వం ఆదుకోవాలి



ఎక్కడా వేతనం పెరగడంలేదు. ప్రభుత్వం మా పరిస్థితిని పరిశీలించి ఫుల్‌టైమ్ స్వీపర్‌గా గుర్తించి పూర్తిస్థాయి వేతనం అందించాలని వేడుకుంటున్నా. ఇప్పటికైనా ప్రభుత్వం స్వీపర్లను ఆదుకోవాలని కోరుతున్నాం.

– మంటయ్య, స్వీపర్, మోతె

పోచమ్మ బోనాలు



ఊరేగింపుగా వెళ్తున్న ఎంపీపీ వనిత, మహిళలు



చొప్పదండి: రాంనగర్‌లో...



మానకొండూర్: అన్నారంలో...

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనంతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. గ్రామదేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ కేతిరెడ్డి వనిత మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో ఏటా పోచమ్మ బోనాలు నిర్వహిస్తామని ప్రజలందరూ సుఖసంతోషాలు, పాడిపంటలతో ఆనందంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మహాత్మానగర్ సర్పంచ్ శ్రీవాణి, మొగిలిపాలెం సర్పంచ్ సుగుణ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోష్‌రెడ్డి, కోశాధికారి అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి, జగ్గారెడ్డి, గౌరవ అధ్యక్షుడు జోగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కేడీసీసీ యువసేన అధ్యక్షుడు విజయ్ రెడ్డి, రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు చిన్న జోగిరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని అన్నారం గ్రామంలో ముదిరాజ్ కులస్తులు ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు చేశారు.

చొప్పదండి: పట్టణంలోని రాంనగర్‌కు చెందిన పద్మశాలీలు ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఇంటికో బోనం చొప్పున మహిళలు ఊరేగింపుగా ర్యాలీగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య, లక్ష్మణ్, సుధాకర్, కృష్ణహరి, భక్త హనుమాన్ మండలి సభ్యులు పాల్గొన్నారు.

'హుజూరాబాద్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయం'

వీణవంక: రాబోయే ఎన్నికల్లో హుజూరాబాద్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక్ సుధాకర్ అన్నారు. మండలంలోని కొండపాక గ్రామంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, కౌశిక్‌రెడ్డి వస్తున్న ఆదరణ ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇతర రాష్ట్రాల నేతలు తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆయన వెంట పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

భవన నిర్మాణానికి నిధులు మంజూరు



ప్రొసీడింగ్ అందిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి: మండలంలోని సాంబయ్యపల్లి గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.4 లక్షల నిధులు మంజూరు కాగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం సంబంధిత ప్రొసీడింగ్ కాపీని సర్పంచ్ కొత్తపల్లి రామన్నకు అందించారు. నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లింగంపల్లి అశోక్, మార్కర రవీందర్, ఉదారం వేణు, సండవేని సతీశ్, కొత్తపల్లి కరుణాకర్, కవిత, నిర్మల, లక్ష్మి, లావణ్య, లచ్చవ్వ పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ఇంటింటి సర్వే



సర్వేలో వివరాలు సేకరిస్తున్న ఎంపీవో కిరణ్, కార్యదర్శి మహేందర్ రావు

తిమ్మాపూర్: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్–2023లో భాగంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం, వాడకం, ఇంకుడు గుంతలు, కిచెన్ గార్డెన్లు, పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త బుట్టల వాడకం, వేరు చేయడం తదితర అంశాలపై సర్వే నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి మహేందర్ రావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దుండ్ర నీలమ్మ, ఎంపీవో కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కె. మహేందర్‌రావు, రికార్డ్ అసిస్టెంట్ అనిత, వీవోఏ మంజుల, చిన్నల్ల, ఆశ వర్కర్లు రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన బట్టు సంపత్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.34 వేల చెక్కును ఆదివారం ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు సంపత్‌కు అందజేశారు. ప్రజల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నాల్లవెల్ల శంకర్‌గౌడ్, వీల్ అసిస్టెంట్ సంఘం జిల్లా కోశాధికారి హన్మండ్ల యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అలుగునూర్ చౌరస్తాలో రోడ్డుపై గొయ్యి



రోడ్డుపై ఏర్పడిన గొయ్యి చుట్టూ ఏర్పాటు చేసిన భారికేడ్లు

తిమ్మాపూర్: కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అలుగునూర్ చౌరస్తాలో ఆదివారం సాయంత్రం రోడ్డుపై గొయ్యి ఏర్పడింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వానలకు భూమి తడిసి ఆదివారం ఒక్కసారిగా కుంగింది. ఏడాది క్రితమే ఇక్కడ రోడ్డు వేయగా ఇంతలోనే రోడ్డుపై గొయ్యి పడడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నాసిరకంగా రోడ్డు నిర్మించారని వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్‌కెఆర్ యాజమాన్యం రాజీవ్ రహదారిని పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్యే కార్యాలయం ఎదురుగా రాజీవ్ రహదారిపై గతంలోనూ భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈవిషయమై టోల్ మేనేజర్ మహేందర్‌ను వివరణ కోరగా సంఘటన స్థలాన్ని పరిశీలించాక గొయ్యి ఎలా పడిందనేది తెలుస్తుందని తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలతో కొత్త జయపాల్‌రెడ్డి

గంగాధర: క్రీడలతో మానసికోల్లాసంగా ఉంటారని మైత్రీ గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్ పోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పోటీల్లో మొదటి స్థానం అవేంజర్స్ జట్టుకు రూ.12వేలు, ద్వితీయ స్థానం విలేజ్ థండర్స్ జట్టుకు రూ.ఆరువేల నగదును అందజేశారు. సర్పంచ్ విజయేందర్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు చలో కలెక్టరేట్

చిగురుమామిడి: సమస్యల పరిష్కారానికి సోమవారం నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమానికి గీత కార్మికులు తరలిరావాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు అత్తపల్లి తిరుపతిగౌడ్ కోరారు. ఆదివారం చిగురుమామిడిలో మాట్లాడారు. మండలంలోని 17 గ్రామాల నుంచి అధిక సంఖ్యలో గీత కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుపతి కోరారు.

నాలుగో రోజుకు జీపీ కార్మికుల సమ్మె

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారంతో నాలుగో రోజుకు చేరింది. ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించాలని జీపీ కార్మికుల మండల అధ్యక్షుడు రావుల మల్లేశం కోరారు. సమ్మెలో తిరుపతిరావు, సంపత్, సదానందం పాల్గొన్నారు.

దళితబంధు అందరికీ వర్తింపజేయాలి

గన్నేరువరం: దళితబంధు ప్రతి కుటుంబానికి వర్తింపజేయాలని వైఎస్సార్‌టీపీ జిల్లా నాయకుడు ఉదయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఆర్భాటాలే తప్ప అమల్లో శూన్యమని విమర్శించారు. దళితబంధు మండలంలోని తక్కువ సంఖ్యలో కుటుంబాలకు ఉన్న గ్రామాన్ని ఎందుకని అమలు చేశారని, మిగతా గ్రామాల పరిస్థితి ఏంటని, ప్రశ్నించిన వారిపై బీఆర్‌ఎస్ అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేదెప్పుడో..?

సైదాపూర్: పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తుందని, మోసపూరిత హామీలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ హామీలను అమలు చేయడంలో విఫలమైందని డీసీసీ అధికార ప్రతినిధి మ్యాకల రవీందర్, డీసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు దాద కొండాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్నా, 'డబుల్' ఇళ్లు ఇంకెప్పుడిస్తారని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదని గ్రామాల్లో ఇళ్లు లేని పేదలు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకుంటున్నారన్నారు.

సమ్మేళనం, సన్మానం

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999–2000 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండలంలోని కొత్తగట్టు గ్రామశివారు రాజీవ్ రహదారిపై ఉన్న ఓ ఫంక్షన్‌హాల్‌లో కార్యక్రమం నిర్వహించి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

ఉచిత వైద్య శిబిరం



ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

హుజూరాబాద్: పట్టణంలోని సిద్ధార్థనగర్ కాలనీలో అలయన్స్ క్లబ్ సిద్ధార్థ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి సుమారు 154 మంది హాజరు కాగా వైద్యులు లావణ్యకొండల్‌రెడ్డి, డాక్టర్ తొగరు విద్యాసాగర్ పరీక్షలు నిర్వహించారు. ఏ టూ జెడ్, ఆర్‌కే ఆల్ ఇన్ వన్ ఫార్మసీలు ఉచితంగా మందులు పంపిణీ చేశాయి. ఈ కార్యక్రమంలో అలయన్స్, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరభద్రరావు, బి.మనోజ్, కౌన్సిలర్ కిషన్, పార్వతీ పాపు యజమానులు కన్నయ్య, దొంగ నాగరాజు ఉన్నారు.

గోపాల్‌రావుపేట జీపీ ఎదుట గ్రామస్తుల ధర్నా



ధర్నా చేస్తున్న గోపాల్‌రావుపేట గ్రామస్తులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట నూతన పంచాయతీ భవనాన్ని పాత పంచాయతీ స్థలంలోనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గ్రామస్తులు జీపీ ఎదుట ధర్నా చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని, అలాంటి ప్రతిపాదనలు విరమించుకొని రోగులకు ఇబ్బంది కలగకుండా పాత స్థలంలోనే నిర్మించాలన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



గన్నేరువరం: ఎస్సైని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వీణవంక: వీణవంక ఎస్సైగా ఎండీ ఆసిఫ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన శేఖర్‌రెడ్డి బదిలీల్లో భాగంగా వీఆర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో హుజూరాబాద్‌లో ఎస్సై ఆసిఫ్ వీణవంకకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానితులు సంచరిస్తే డయల్ 100కి లేదా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

గన్నేరువరం: గన్నేరువరం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నర్సింహారావును పలు పార్టీల అధ్యక్షులు, సర్పంచులు, నాయకులు కలిశారు. బదిలీపై కరీంనగర్‌కు వెళ్తున్న మాజీ ఎస్సై సురేందర్‌కు వీడ్కోలు పలికారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకన్న, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు సునీల్, యూత్ నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, సురేశ్, సర్పంచులు మోహన్‌రెడ్డి సంపత్, కరుణాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సంపత్‌రెడ్డి, డైరెక్టర్ గొల్లపల్లి రవి, మల్లేశం, శ్రీనివాస్, రాజ్‌కుమార్, వలయ్య, కిషన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, అనిల్, విజేందర్, పర్వతాలు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై విరిగిపడిన చెట్టుకొమ్మలు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ శివారులో జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి భారీ వాహనం ఢీకొనడంతో చెట్టుకొమ్మలు విరిగిపడ్డాయి. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు రామచంద్రం, రవి చెట్టుకొమ్మలు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.





'అ'పూర్వ' సమ్మేళనం

గంగాధర: మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయం 2004–05 పదో తరగతి విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన టీచర్లను సన్మానించారు. కరస్పాండెంట్లు లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి పాల్గొన్నారు.

సైదాపూర్: మండలంలోని దుద్దెనపల్లి పాఠశాల 1990–91 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురువులను సన్మానం, పాదాభివందనం చేశారు. గ్రామానికి చెందిన అంధ విద్యార్థినికి ఆర్థికసాయం చేశారు. గ్రామంలోని పాఠశాల కార్యక్రమాలకు సన్మానించారు. సర్పంచ్ యోగేందర్‌రెడ్డి, గురువులు మల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కనకయ్య, పూర్వ విద్యార్థులు ఉన్నారు.